వందకి
రెండు వందలు
సంపాదించాలన్న
అతను చట్టం
చేతుల్లోంచి
తప్పించుకున్నాడా ?




# ఒకటికి రెండు

"వందకి రెండు వందలు"

"భయం ఏమీ లేదంటావా?"

"నీలాటి తెలివైనవాడు అనవలసిన మాట కాదు"

"ఇటువంటి విషయాల్లో నాకింకా అనుభవం లేదు"

"ఈ కనకారావుసీతో వున్నంత వరకు నీకేం భయంలేదు అసలు నోట్లకి, మా నోట్లకు తేడా అసలే తెలియదు...చిత్ర మేమిటంటే మా నోట్లే అసలయినవని, అసలు నోట్లే దొంగవని అనుమానంతో, పరీక్షకూడా చేశారుట"

"నేను కొంచెం ఆలోచించుకోవాలి"

"అయితే సాయంత్రం క్లబ్ దగ్గర కలుస్తా..."

"సాయంత్రం వరకు వద్దు. మధ్యాహ్నమే రా... ఈ రోజు నెలకి ఆఖరు రోజు... జీతాలు తీసుకుని "బకరే" (మేకలు) క్లబ్‌కి వస్తాయి. వీరవూపు మీదుంటారు ఈరోజు... సాయంత్రానికి ఖాళీ అయిపోతుంది...చాలా మట్టుకు... మిగిలిన విషయాలు హోటల్లో మాటాడుకోవచ్చు. ఇంతవరకు పప్పులో కాలువేయలేదు ఈ ప్రకాష్...ప్రకాష్, చేసే పనులన్నీ పకడ్‌బందీగా వుంటాయి"

"అయితే వప్పుకున్నట్టేగా!... కనకారావు అడిగాడు"

కనకారావుకి పాతికేళ్ళుంటాయి. నల్లగా, పీలగా వుంటాడు. రెండేళ్ళు కాలేజీలో చదివి, సారంలేని విద్యార్థి జీవితానికి అలవాటు పడ్డాడు కనకారావుకి డబ్బుకు ఎప్పుడూ లోటున్నట్టు కనపడదు. ఏదో



రకంగా సంపాదిస్తుంటాడు... క్లబ్‌లో పేకాడతాడు... పూర్తిగా ఆడడు... సమయంచూసి తప్పుకుంటాడు.. డ్రింక్సు సరఫరా చేస్తాడు తినబండారాలు అమరుస్తాడు...తన అవసరాలకు కావలసినది తేలిగ్గా సంపాదించుకుంటాడు. లోకంలో

ఇంతమంది తెలివితక్కువ వాళ్ళుంటారని ముందు అనుకోలేదు రెండేళ్ళు గడిచిన తరువాత తన తెలివిమీద నమ్మకం. [illegible] అనవసరంగా ఈ చిన్న చిన్న విషయాల మీద వృథా అయిపోతున్నాయనే బాధ. అస్థిరంగా ఎన్నాళ్ళిలా, పెద్ద మొత్తంలో

జాక్‌పాట్ కొట్టాలని ఆశా పెరిగిపోసాగాయి రోజు రోజుకీ

కోయంబత్తూరు నుండి గణపతి, పరశురాం కలిశారు కనకారావుని... గంటల్లో తనకి కావలసినది గెలుచుకుని, సీసాలు సప్లై చేస్తూ తిరిగే కనకారావు తమకు కావలసిన వ్యక్తి అని గ్రహించారు. పరిచయం చేసుకుని "వందకి రెండు వందల" ప్రతిపాదన చేశారు

"ఆప్పా!...ఒక యాభై వేలు తెస్తివా లక్ష ఇస్తాము... నువ్వే పెట్టుకోవచ్చు ఇటువంటి కిలబ్..." అన్నారు.

"అంత రొకం (డబ్బు) నా దగ్గరెక్కడుంది...రోజూ పదో, ఇరవైయో, పేకాటలో గెలుచుకుంటాను, పైన నాలుగయిదు రూపాయలు సంపాదించుకుని రోజులు గడిపేస్తున్నాను..."

"రొక్కం నీ దగ్గర లేకపోయినా పర్వాలేదు...పార్టీ ఎవరినైనా చూడప్పా... రూపాయికి పది పైసలు నీకిస్తుము..."

కనకారావుకి ఇదేదో బాగానే వున్నట్టనిపించింది. డబ్బు తనది కాదు...ఎవరిదో... లక్ష రూపాయలకు నోట్లు మారిస్తే, ఈ కోయంబత్తూరు వాళ్ళు పదివేలిస్తారట... ఆ పదివేలతో తన వేర్పు వుపయోగించి వృద్ధి చేసుకోవచ్చు...

కాలేజీలో చదువుకునేటప్పుడు పరిచయం అయిన ప్రకాష్ గుర్తుకు వచ్చాడు కనకారావుకి...

* * *

జనరల్ ఎడ్యుకేషన్ క్లాసుకి లెక్చరర్ ఎవరూలేరు. ఆ పిరియడ్ అంతా ఖాళీ... ఇంటికి పోదామంటే, ఆ తర్వాత పిరియడ్ మేథమేటిక్సు... తప్పనిసరిగా విద్యార్థులంతా కాలేజిలో వుండి తీరాలి. ప్రతి సోమవారం మధ్యాహ్నం మొదటి పీరియడ్ జెనరల్ ఎడ్యుకేషన్ పీరియడ్...

క్లాసంతా గోలగా వుంది... నాలుగయిదు గ్రూపులుగా చేరి విద్యార్థులంతా మాట్లాడుకుంటున్నారు. ఖాళీగా కూర్చున్న కనకారావుకి తటుక్కున ఒక ఆలోచన మెరిసింది. తను కూర్చున్న బెంచిలోనుంచి లేచి, లెక్చరరు కూర్చునే డయాస్ వైపు వెళ్ళాడు. టేబులుపై నున్న డస్టరుతో చప్పుడు చేస్తూ అన్నాడు

డియర్ స్టూడెంట్సు...జెనరల్ ఎడ్యుకేషన్‌కి మనకు లెక్చరర్ను ఇంకా అపాయింటు చేయలేదు. అందుకే ఈక్లాసు నేను తీసుకోవాలని అనుకుంటున్నాను... నేనో చిన్న పొడుపు కథ చెబుతాను. అది విప్పితే మంచి బహుమానం..."

మాట్లాడుకుంటున్న పిల్లలంతా చిత్రంగా కనకారావుని చూస్తున్నారు.

"బహుమానం నువ్వే ఇస్తావా?... ఎంత?" ఎవరో అడిగారు.

"బహుమానం నేనివ్వను... మీరే ఇచ్చుకుంటారు...ఎంత కావాలో మీరే నిర్ణయించుకోండి..."

"ఎంత కావాలి..."

"మంచి ఫిగర్.. మనం నలభైమందిమి వున్నాం... ఒకొక్కరు రెండున్నర నాకివ్వండి..." అన్నాడు.

క్లాసులో పెద్ద కలకలం రేగింది.

"రూపాయికన్న ఎక్కువ ఇవ్వలేం.." ఒక విద్యార్థి అన్నాడు...

"నేను పది పైసలే..." ఇంకో

దన్నాడు.

"ఎవడ్రా వాడు... కాలేజీలో నుంచి వెళ్ళగొట్టాలి...పది పైసలట...ఏడి, వాడి పేరే ఇస్తా..." ముందుకు వచ్చాడు. ఒక యువకుడు.

ఆఖరికి ప్రతి ఒక్కరూ రూపాయి ఇవ్వడానికి నిశ్చయమయింది.

నలభై రూపాయలు పోగయ్యాయి...

కనకారావు నలభై రూపాయలు టేబులు మీద పెట్టి, కుతూహలంగా చూస్తున్న విద్యార్థులను చూస్తూ అన్నాడు...

"నేను చెప్పిన సమస్యకు సమాధానం చెప్పిన వాడికి ముప్పై రూపాయలు - బహుమానం...ఎవరూ చెప్పకపోతే ఆ ముప్పై నాకే...మిగిలిన పది నిర్వాహకులకు పోతుంది..."

"నిర్వాహకులా అది నువ్వే...చాలా స్మార్ట్..." లెక్కలు చేసుకుంటున్న ప్రకాష్, కుతూహలంగా చూస్తున్నాడు జరిగే వ్యవహారం...కనకారావు మోసం చేయబోతున్నట్టు అతనికి అనిపించింది. డయాస్‌కి దగ్గరగా వచ్చి కూర్చున్నాడు ప్రకాష్...


"తెలుగులో, మనం రోజూ వాడే మాటల్లో ఒకే అర్థం వచ్చేవి కొన్ని వున్నాయి. తరచూ ఆ రెండూ వాడుతూ వుంటాం మనం...నేను ఒక జత చెబుతాను...మీలో ఎవరైనా అలాటి మరో రెండు జతలు చెప్పాలి...ఆల్‌రైట్..."

అందరూ తలలూపారు

"వానా...వర్షం...ఈ రెండూ వుపయోగిస్తాం వాన వస్తుంటే...అదే వర్షం వస్తుంటే...ఇదే కోవకి చెందిన మరో రెండు జతలు చెప్పండి..."

క్లాసంతా నిశ్శబ్దం...అందరి బుర్రలూ వేగంగా పని చేస్తున్నాయి.

---



## 22 భాషల పత్రికలు

మనదేశంలో దినపత్రికలు ఎన్ని భాషలలో ప్రచురింపబడుతున్నాయో మీకు తెలుసా? మొత్తం ఇరవై రెండు భాషలలో దినపత్రికలు మనదేశంలో ప్రచురింపబడుతున్నాయి అయితే కాశ్మీరు భాషలో మాత్రం... దినపత్రికలు ప్రచురింపబడటంలేదు! వంద దినపత్రికల్ని కల్గి ఉన్న భాషలు మనదేశంలో అయిదు ఉన్నాయి! ఇక వారపత్రికల విషయానికి వస్తే కేరళకు చెందిన మలయాళ మనోరమ అయిదున్నర లక్షలకు పైగా సర్క్యులేషన్‌తో దేశంలో ప్రథమ స్థానాన్ని వహిస్తోంది. రెండవ స్థానాన్ని తమిళ వారపత్రిక 'కుముదం' కాపాడుకుంటోంది. తెలుగు వారపత్రికలలో ఆంధ్రభూమికి సర్క్యులేషన్ అతిఎక్కువ అని మీకు తెలుసు కదూ!

—జూపిటర్

"రోజా...గులాబీ..." చెప్పాడొకడు

"పరభాషా పదాలుండకూడదు..." కనకారావు షరతు చెప్పాడు

కొంత సమయం గడిచింది

"నీరు...నీళ్ళు..." ప్రకాష్ చెప్పాడు

"ఇంకోటి కూడా చెప్పాలి...అప్పుడే ఈ ముప్పై రూపాయలు నీవి..."

ఇంకో పదం ఎవరికీ పట్టలేదు...విద్యార్థులలో సహనం నశిస్తోంది...

"మాకు తెలియదు...నువ్వు చెప్పు..." కనకారావుని అడిగారు

నిజానికి కనకారావుకి తెలీదు....ఎవరు చెప్పినా చెప్పకపోయినా, తన పది తన కొస్తుంది కదా అన్న వుద్దేశ్యంతో, ఇది మొదలు పెట్టాడు...కాని తన అంచనాలకి విరుద్ధంగా క్లాసులో గొడవ మొదలయింది.

"మా డబ్బు మాకిచ్చెయ్యి, నువ్వు చెప్పకపోతే...మమ్మల్ని మోసగించినందుకు అందరికీ తలో రూపాయి జరిమానాగా ఇచ్చుకో..."

స్టూడెంట్సందరూ ఒకటయ్యారు...కనకారావు పథకం బెడిసింది...పది రూపాయలు రాకపోగా, ఇంకో నలభై పోయే ట్టున్నాయి. కనకారావుకి చెమటలు పడుతున్నాయి

"కనకారావ్! బోల్తాపడ్డావ్...నలభై రూపాయలిస్తేనే సాయం చేస్తా..." ప్రకాష్. కనకారావ్ చెవిలో వూదాడు.

కనకారావుకి ఈ పద్ధతి తప్ప ఇంకో గత్యంతరం కనపడలేదు నలభై మంది తలచుకుంటే తన దగ్గరున్న డబ్బంతా లాక్కుంటారు బలవంతంగా...

కనకారావు తలవూపాడు సరే నన్నట్టు.

ప్రకాష్, కాగితం మీద రాసిచ్చాడు ఆ జంట పదం.

క్లాసులో వినిపించాడు ఆ పదాన్ని కనకారావు. ఆ పదం విన్న క్లాసు నిశ్శబ్దమై పోయింది నలభై రూపాయలు తీసుకున్నాడు కనకారావు ఆ తరువాత అడిగాడు కనకారావు ప్రకాష్‌ని ఆ పదం ఎలా తట్టిందని.

"నిన్ను చూసే..."

"నన్ను చూసా?..."

"అవును. పథకం వేస్తే పకడ్ బందీగా వుండాలి...తొందరపడితే ఇలాగే చిక్కుల్లో పడతావ్...

వారిద్దరి పరిచయం అలా ప్రారంభమైంది...గణపతి. పరశురాంలను చూడగానే, ప్రకాష్ కాగితంలో రాసిన మాటలు గుర్తుకొచ్చాయి. ఆ జంట పదం... శుంఠ...చవట..."

* * *

ప్రకాష్. క్లబ్ ఆవరణలో నిలబడి ఆలోచిస్తున్నాడు వందకి రెండు వందలు... అంత తేలిగ్గా రాదు...ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తే తప్ప, లేకపోతే చిక్కుపడటం ఖాయం.

ఆఫీసుల్లో జీతాలు తీసుకుని ఒక గంట ముందే వచ్చేస్తున్నారు వుద్యోగులు. క్లబ్‌లో పేకాడేసి గెలిచేయాలని, బాగా డబ్బుతో ఇంటికివెళ్ళి, పెళ్ళాం పిల్లల్ని, ఆశ్చర్యంతో ముంచెత్తాలని ప్రతి వాడి ఆశ. అయితే కనకారావు ప్రకాష్ లాంటి వాళ్ళు. గాలం వేసుకుని కూర్చుని వుంటారు ఇటువంటివాళ్ళ కోసమే...ఏ అర్ధరాత్రో అయ్యేసరికి తమ కలలు కరిగిపోయాయని


తెలుసుకునేసరికి రిక్షాకి కూడా డబ్బు లేకుండా తయారవుతుంది పరిస్థితి. ఈ సురోమంటూ ఏ తెల్లవారు ఝాముకో ఇంటికి చేరుకుని తేలుకుట్టిన దొంగల్లా, ముసుగు పెట్టి పడుకుంటారు... ఇంకోసారి జీతాలవాడు క్లబ్‌కి వెళ్ళకూడదనుకుంటారు. అయితే జీతం రాగానే చేసుకున్న ప్రతిజ్ఞలన్నీ మరచిపోయి. 'క్రితంసారి టైము సరిలేక అంతాపోయింది. అదీ, ఇదీ ఇప్పుడు కొట్టుకోవాలి' అన్న దృఢ నిశ్చయంతో మళ్ళీ వస్తారు. కథ చర్విత చర్వణం అవగానే, నిరాశతో ఇళ్ళకు చేరుకుంటారు. ఇలా జీవితాలు గడిపేసి నిరాశావాదులుగా తయారవుతారు.

ప్రకాష్, కనకారావులాగా చదువు మానెయ్యలేదు. ప్రకాష్ ఇంకా స్టూడెంటే. తనవల్ల కాకపోబట్టే కనకారావు తన దగ్గిరకు వచ్చాడు అనుకున్నాడు ప్రకాష్. దొంగనోట్లు మార్చాలంటే ఏ ఒక్కడితో అయ్యేపని కాదు. అందుకే గణపతి, పరశురాం, వేటకుక్కల్లా ఊరిమీద పడ్డది.

సెంటర్లో ఏపెక్స్ సినిమాహాలు, దానికి అనుకునే ఏపెక్స్ ఏసి హోటలు, బ్యూటి పార్లర్ ఇవన్నీ ఆ యజమానికి ఇలా దొంగనోట్లవల్లే వచ్చినట్టుగా చెబుతారు వూళ్ళో.

తనవాటా ఆస్తిఅమ్మితే ఏభై, అరవై వేలు వస్తుంది. ఈ వ్యాపారంలో పడితే, ఏడాది తిరిగేసరికి తనూ కొనవచ్చు ఒక సినిమా హాలు. ఒక హోటలు. ఒక బ్యూటీ పార్లరు, ప్రైవేటు లగ్జరీ బస్సులు, ప్రకాష్ ఆలోచనలు గాలిలో తేలుతూవున్నాయి. అయితే ఈ నోట్లను మార్చడమే కష్టం.

ఆలోచిస్తూన్న ప్రకాష్‌కి చురకలా



ఇంకో ఆలోచన వచ్చింది గణపతి పరశు రాం అలాంటి వాళ్ళు కాదు కదా! అలా అయితే మొదటికే మోసం

* * *

మిత్రులిద్దరూ, తమ గదిలో కూర్చుని, అన్ని కోణాలలో నుంచి ఆలోచించి బ్రహ్మాండమైన ప్లాను సిద్ధం చేసుకున్నారు.

ఒకటి ముందు నోట్లను పరీక్షించు కోవాలి రెండు అవి చలామణిలో తేవడానికి హోటలో బ్యాంకో ఎన్నుకోవాలి నమ్మకమైన (?) మనిషిని పట్టుకోవాలి మూడు గణపతి, పరశురాం మోసం చేయకుండా చూసుకోవాలి

* * *

కనకారావు వారం రోజుల్లో ప్రకాష్‌కి కావలసిన సమాచారం తీసుకువచ్చాడు.

"నోట్లని ఇన్‌ఫ్రారెడ్ రేస్‌తో పరీక్షించి అవి సర్క్యులేషనులోకి వెళ్ళవచ్చా లేదా అని చెప్పే ఒక సైంటిస్టుని పట్టుకున్నాను తనపేరు చెప్పొద్దన్నాడు పరీక్షించిన ప్రతినోటుకు పదిరూపాయలు ఇవ్వాలి అదీ ముందే ఇవ్వాలిట దొంగవి కావు మంచివి"

"అంటే మన దగ్గరున్న మంచినోట్లు, కొన్ని ముందే తీసి పెట్టుకోవాలన్న మాట. మిగిలిన నోట్లకు వందకి రెండువందలు తీసుకోవాలి మరి వాటి సర్క్యులేషన్ సంగతి?" కనకారావడిగిన ప్రశ్నకి ప్రకాష్ సమాధానం చెప్పాడు

ఏ ఎస్. బ్యాంకు కౌంటర్ క్లర్కుతో మాట్లాడేను.. మంచి బ్యాంకునోట్లు మార్చి తననోట్లు సర్క్యులేషనులో పెట్టడానికి వందకి ఇరవై కావాలిట"

"అంత ఆశా... పిల్లలున్నవాడా?"

"వెధవకి ఇంకా పెళ్ళవలేదు"

"బ్యాచిలర్ గాడికి ఎందుకంత డబ్బు"

"లవర్‌ని కాశ్మీర్ తీసికెడతానని మాటిచ్చాడుట...మరి మీ సైంటిస్టు ఏం చేస్తాడు మనం ఇచ్చిన డబ్బుతో"

"మెడికల్ కాలేజీలో డొనేషను కట్టాలిట కొడుకు సీటు కోసం"

"మనం చాలా మందికి సాయ పడుతున్నాం..."

* * *

"టంకశాలలో పనిచేసి డిస్మిస్ అయిన మా పనివాడు. నకిలీకి అసలుకి తేడా తెలియకుండా ప్రింటుచేయగలడు నోట్లపై ఇండెక్సు నెంబర్లు అంటే ఎడి ఎయ్, ఎఫ్‌డబ్ల్యు వరుస నెంబర్లు 000, 001, నుండి 999 999లూ "బ్లాక్ ప్రింటింగ్ ఇంక్"తో ముద్రిస్తాడు. ప్రతినోటు పరీక్షించి మీకిస్తాం"

గణపతి, పరశురాం, కొత్తగా పరిచయం అయిన ప్రకాష్‌తో చెబుతున్నారు, మచ్చుకు తెచ్చిన ఒకనోటు చూపిస్తూ

అంతకు ముందురోజే ప్రకాష్ తన వాటా అమ్మి డబ్బు తెచ్చుకున్నాడు. అయితే ఎంతడబ్బు తన దగ్గర వుంచుకోవాలి, సైంటిస్టు పరీక్ష నిమిత్తం ఇవ్వడానికి, ఎంత డబ్బు గణపతికి, పరశురాంకి ఇవ్వాలి అనేది తేలడం లేదు

తన సమస్య ప్రకాష్ ఇలా రాసుకున్నాడు కాగితం మీద

నా దగ్గర అరవై వేలున్నాయి అరవై వేలకి మూట ఇరవైవేలు నకిలీవి వస్తాయి. ప్రతీ వెయ్యి రూపాయలకు వంద పరీక్ష

ఖర్చుల నిమిత్తం సైంటిస్టుకు ఇవ్వాలి. ఎంతసొమ్ము ముందుగా తీసి పెట్టుకోవాలి పరీక్ష ఖర్చు నిమిత్తం?

నూట ఇరవై వేలకు పన్నెండువేలు తీసివేసి అరవై వేలలోనుంచి. మిగిలిన నలభై ఎనిమిది వేలకు నకిలీ నోట్లు తీసుకుంటే తొంభై ఆరువేలే వస్తుంది పరీక్ష ఖర్చు అప్పుడు తొమ్మిదివేల ఆరువందలే! మంచినోట్లు ఇంకా రెండువేల నాలుగు వందలు మిగుల్తాయి వాటిని వృధాగా వుంచడమెందుకు, తనకు వచ్చే నకిలీనోట్లు పరీక్ష ఖర్చులు సరిగ్గా అరవై వేలకు సరిపోవాలి? ఎలా?

గణపతీ, పరశురాంల గురించి అనుమానం ఇంకా తీరలేదు ప్రకాష్‌కు... ఫ్లాష్‌లా ఆలోచన తట్టింది.

విశ్వనాథం ఇంటి వైపు చకచకా నడవడం మొదలు పెట్టాడు

విశ్వనాథం, ప్రకాష్ కలిసి చదువుతున్నారు ఇంటరుతో ఆపేసి, ప్రైమరీ స్కూల్లో వుపాధ్యాయుడుగా చేరిపోయాడు విశ్వనాథం ప్రకాష్‌ను చూడగానే. ఆశ్చర్యంగా, ఆనందంగా ఆహ్వానించాడు విశ్వనాథం.

"రా...రా... ప్రకాష్... మీరంతా వూరివదలి పెద్ద చదువులకు వెళ్ళిపోయారు... చదువు పూర్తయిందా?"

"చదువింకా అవలేదు విశ్వనాథం... నీ పనే బాగుంది... వుద్యోగం చేసుకుంటూ... నాటకాలేసుకుంటూ...... అన్నట్టు ఇంకా నాటకాలాడుతున్నావా?" ప్రకాష్ అడిగాడు.

విశ్వనాథం భార్య చంటిపిల్లవాడిని చంకనేసుకుని బయటకు వచ్చింది పరిచయాలయిన తర్వాత ప్రకాష్‌తో అంది.

"మీ స్నేహితుడికి, పెళ్ళాం ముగ్గురు పిల్లలకన్నా, నాటకాలే ఎక్కువ... ఇల్లు గడవకపోయినా పట్టించుకోరు..."

మనసులో అనుకున్నాడు ప్రకాష్.

"మంచిదే... అసలు విషయం చెప్పకుండా వీడిని వాడుకోవాలి...

* * *

సాయంత్రం. సముద్ర తీరంలో, సర్వితోటల్లో కూర్చున్నప్పుడు విశ్వ

---

## ప్రేమ



"ఏరా రాజా నీ రాణి ప్రేమ ఎంతవరకు వచ్చింది" అడిగాడు జాని.

"ప్రస్తుతం వాణి ప్రేమలో వున్నాను" చెప్పాడు రాజా.

"అదేం రాణికి పెళ్ళయిపోయిందా"

"అవును... నేనే పెళ్ళి చేసుకున్నాను" చెప్పాడు రాజా.

—పి వి రమణకుమార్ (చిలకలూరిపేట)

---

వాధం అడిగాడు

"పోలీసు వేషాలలో రావాలన్నావ్? ఎంతమంది వుండాలి..."

"ఒక ఇనస్పెక్టరు... ఇద్దరు పోలీసులైతే చాలు... నువ్వు ఇనస్పెక్టరు అయితే ఇంకో ఇద్దరినీ పట్టుకురావాలి..."

"అదేం సమస్యకాదు... మా సమాజంలో ఇద్దరుకాదు పదిమంది కావాలన్నా దొరుకుతారు అయినా ఇదంతా ఎందుకు?"

చెప్పానుగా మా స్నేహితులంతా ఈ "డబ్బులదీవి"కి విహార యాత్రగా వస్తూ వున్నాం... డ్రింక్సు అవీ తెప్పించుకుంటారు మిమ్మల్ని పోలీసు వేషంలో చూసి ఎలా అడుసుకుంటారో చూద్దామని..." విశ్వనాథం ఏదో తటపటాయించడం చూసి అన్నాడు.

"ఖర్చుకు భయపడకు. మేకప్‌కి ఖర్చుంటుందని నాకు తెలుసు... అది నే ఇస్తా.. మీరు బాగా నటిస్తే. మీ సమాజానికి నా చందా వెయ్యి..." ఆ విశ్వనాథం ఆనందంతో తబ్బిబ్బయి, "వెయ్యి" అన్నాడు

"నువ్వు కావాలంటే ఇంకో అయిదు వందలు బోనస్..."

సరిగ్గా ఈ మాటంటున్నప్పుడే తట్టింది అరవై వేలలో ఎంత సొమ్ము పరీక్ష ఖర్చులకు తీసి పెట్టాలి అన్నది, ప్రకాష్‌కి

* * *

"ఏ అంకెనయినా, ఇటువంటి సమస్య వచ్చినప్పుడు 5/6 తో భాగిస్తే వచ్చే మొత్తానికి రెండితలలో పదోశాతం. మిగిలిన 1/6 కు సమానం..."

"ఈ లెక్కలు నాకు రావుగాని, నీ దగ్గరున్న అరవై వేల్లో ఎంత ఇస్తున్నావ్ గణపతికి పరిశురాంకి

ఏవో లెక్కలు చెబుతున్న ప్రకాష్‌కి అడ్డుపడుతూ అన్నాడు కనకారావు

"అరవై వేలలో ఆరో వంతు పదివేలు. ఇక మిగిలినది యాభై వేలు. ఈ మొత్తానికి లక్ష రూపాయలు వంద రూపాయల నోట్లు వస్తాయి అంటే వెయ్యి వంద రూపాయల నోట్లన్నమాట ఒక నోటు పరీక్షించడానికి పది రూపాయల చొప్పున పదివేలు ఖర్చవుతుంది. ఇప్పుడు సరిగ్గా సరిపోయింది కదా"

"నోట్లు ఎక్కడ మార్చుకుందాం... ఇక్కడకు రమ్మననా?..."

"ఆ నకిలీ నోటు ముఖాలు ఈ లోకాలిటీలో కనపడడం మంచిదికాదు... తర్వాత ఎంక్వయిరీలో బయట పడతాయి. నే చెప్పాగా ఏది చేసినా నేను పకడ్బందీగా చేస్తానని..."

"ఎక్కడకి రమ్మంటావ్?"

"డబ్బుల దీవికి..."

* * *

డబ్బులదీవి దగ్గర సముద్రంలోతెక్కువ. వూరికి దూరంగా వున్న మీదట, జనం ఎప్పుడోకాని ఈ దీవికి రారు ఒకరో ఇద్దరో వచ్చినా. సముద్రపుహోరు జన సంచారంలేని సర్వితోటలు, గంటకో, అర గంటకో కనిపించే, ఒకటో అరో పక్షులు, నిశ్శబ్ద వాతావరణం చూసి తొందరగా అక్కడనుండి వెళ్ళిపోదామా అని ఆతృత పడతారు.

"డబ్బులదీవి"కి వచ్చి పది నిమిషాలయింది, కనకారావు ప్రకాష్... తన

మామూలుకు విరుద్ధంగా, ప్రకాష్ జుట్టు, అణిచి పెట్టి వెనక్కి దువ్వాడు తెల్లటి టోపీ, పంచె, లాల్చీ... ఎవరూ గుర్తు పట్టకుండా అని. ప్రకాష్ జాగ్రత్తకు కనకారావు మనసులోనే మెచ్చుకున్నాడు

ప్రకాష్ చేతిలో సూటుకేసు వుంది దానిలో తన వంతు ఆస్తి అమ్మిన యాభై వేలు వున్నాయి

దూరంగా వస్తున్న గణపతి, పరశురాంలు సముద్రపు ఇసుకలో కదులుతున్న నీడలలా కనిపించారు.

ఇద్దరూ దగ్గరయ్యారు.

గణపతి పరశురాంలు తను అనుమానించినట్టు చేస్తారు అందుకే విశ్వనాధం పార్టీని తను పెట్టింది. తను అనుకున్నట్టు జరిగితే విశ్వనాధం సమయస్ఫూర్తితో ప్రవర్తించగలడు ; కాని తను పూర్తి వివరాలు ఇవ్వలేదుగా ; అలా ఇవ్వడం ప్రమాదము: తెలిసి ఇవ్వలేదు

గణపతి చేతిలో సూటుకేసు వేలాడుతోంది. దానిలోనే వున్నాయి "ఒకటికి రెండు" నోట్లు

తనకిచ్చిన సూటుకేసు తెరచి, వంద రూపాయల కట్టలు పదివేలవి పది లెక్కపెట్టుకున్నాడు ప్రకాష్. గణపతి కళ్ళతోనే ప్రకాష్ ఇచ్చిన నోట్లు లెక్కపెట్టి తృప్తి పడ్డాడు.

సూటుకేస్ తాళం వేసి, తను అనుకున్నట్టు గణపతి, పరశురాంలు చేయనందుకు తేలిగ్గా నిట్టూరుస్తూ, దిబ్బలదీవి వూరువైపు తిరిగారు కనకారావు, ప్రకాష్. కనకారావు తన వాటా తీసుకున్నాడు గణపతి నుంచి

సరిగ్గా అదే సమయంలో, ఇనస్పెక్టరు వేషంలో విశ్వనాధం, పోలీసుల వేషంలో అతని ఇద్దరు స్నేహితులు వస్తూవున్నారు. సర్వీ తోపులతో నుంచి ఖాకీ యూనిఫాంలో పదిమంది దాకా తుఫానులా బయటకు వచ్చారు. ఎంతో అనుభవంవున్న గణపతి, పరశురాం మెరుపులా పరుగెత్తి చెట్ల చాటున మాయమయ్యారు యూనిఫాంలో మనుషులను చూడగానే, ప్రమాదంగుర్తించి, వూరివైపు పరుగెత్తడం ప్రారంభించారు ప్రకాష్, కనకారావు. అరుస్తూ వస్తున్న యూనిఫాం మనుషులు, పోలీసు దుస్తులతో వస్తున్న విశ్వనాధాన్ని చూడగానే ఆగిపోయారు. అనుకోని పరిణామానికి భయపడి పోలీసు వేషంలోవున్న విశ్వనాధం.

## మొదటి కాన్పు



ఆసుపత్రి నుండి ఆడపిల్ల పుట్టిందని ఫోను వచ్చింది కుటుంబరావుకి.

"అదేమిటి... పెళ్ళయిన నాలుగు నెలలకే ప్రసవించిందేమిటి నా భార్య" అన్నాడు సదాశివంతో.

"కంగారు పడకోయ్! ఇప్పుడు జరిగే మొదటి కాన్పులన్నీ యింతే... ఆ తర్వాత మామూలు అవుతుంది" చెప్పాడు సదాశివం.

—పి వి రమణకుమార్ (చిలకలూరిపేట)

పరుగెత్తడం ప్రారంభించాడు.

కొంతదూరం పోయి ఆయాసంతో ఆగాడు ప్రకాష్. రివరకావు ఇంకో దిక్కుకి పోయాడు. తలమీద టోపి కంగారులో ఎక్కడో పడిపోయింది. ఆయాసం తగ్గి మళ్ళీ పరుగెత్తేటంతలో, వళ్ళు జలదరించేటట్టు, భయంతో గుండె పగిలేటట్టు పేలిన శబ్దం, ఆ వెనుకే బాధతో, గింగిరాలాడుతూ అరిచిన ఆర్తనాదం

* * *

వి. ఎస్ బ్యాంకు కౌంటర్ క్లర్కు ప్రకాష్ రూము ముందు కాచుకొని వున్నాడు ప్రకాష్ సూటుకేసుతో ఇంటికి వెళ్ళేవరికి. అలక్ష్యం చేయకుండా తన చేతిలో సూటు కేసు వదిలించుకున్నాడు ప్రకాష్. అది ఎంత దూరంగా వుంటే అంత మంచిదను కున్నాడు ప్రకాష్

"వారానికి పది వంతున తెచ్చిఇస్తా... ఒక్కసారి అయితే ప్రమాదం..."

ప్రకాష్ ఆలోచనల్లో ఎక్కడో వున్నాడని, తను ఇక మాట్లాడినా వినడని తెలిసి వెళ్ళిపోయాడు వి. ఎస్. బ్యాంకు కౌంటర్ క్లర్కు

తిబ్బల దీవి సముద్రపు వడ్డున ఏం జరిగినదీ మర్నాడు పేపర్లో వస్తుందను కున్నాడు ప్రకాష్. పేపర్లోగాని, రేడియోలో గాని ఎటువంటి వార్తాలేదు. నాలుగోరోజు రివరకావు ఒక వార్త తెచ్చాడు

కస్టమ్స్‌లో విజిలెన్సు విభాగం. వాళ్ళు తిబ్బల దీవిలో కాపు వేసి వున్నారట. దొంగరవాణా దార్ల కోసం. తమ ప్రవర్తన చూసి అనుమానంవేసి వెంబడించ బోయారట... పోలీసుల వేషంలో వస్తున్న విశ్వనాథం పార్టీని చూసి, ఈ స్థలంలో పోలీసులెందుకుంటారా అని అనుమానంతో వెంబడించి, ఆగమంటే ఆగక పోయేసరికి కాల్పులు జరిపారట. కాల్పులలో గాయపడి ఆసుపత్రిలో వున్నాడుట విశ్వనాథం. విశ్వనాథాన్ని ఆసుపత్రిలో చూడటానికి వెళ్ళిన ప్రకాష్‌ని అనుమానంగా చూశారు, అక్కడ కాపలావున్న కస్టమ్స్ వాళ్ళు.

మంచాని కతుక్కుని పడివున్నాడు విశ్వనాథం. ప్రక్కనే భార్య, ఏడుస్తున్న ముగ్గురు పిల్లలు.

"గుండు కాలులో గుచ్చుకుంది. ఆపరేషనుచేసి తీసేశారు అయితే షాక్‌తో మాటపడి పోయింది... వెర్రిచూపులు తప్ప, ఎవరిని గుర్తు పట్టడంలేదు..." ఎలా వుందని అడిగితే డాక్టరు చెప్పాడు.

"ఎవ్వరిని గుర్తుపట్టడంలేదు..." డాక్టరు చెప్పిన మాట చల్లగా తగిలింది ప్రకాష్‌కు

"స్నేహితుడా... నా కోసం నీవు అదే పరిస్థితిలో వుండిపో... ఇంకా సాయం చెయ్యాలంటే తొరగా చచ్చిపో..." విశ్వనాథంను తలుచుకుంటూ ప్రకాష్ అను కున్నాడు.

* * *

ప్రకాష్‌కు నాలుగువారాల్లో నాలుగు పదివేల నోట్లు అందాయి. బ్యాంకు ఇచ్చే ముందు పరీక్ష నిమిత్తం పంపించాలని చెప్పితే కౌంటర్ క్లర్కు తిరిగి సూటుకేసు ప్రకాష్ కిచ్చాడు. వెయ్యి నోట్లు "ఇన్‌ఫ్రారెడ్" కిరణాలద్వారా పరీక్షించి, పేలిరంగు, తెలుపు ఫ్లోరెన్సు, ఇండెక్సు నెంబరు, సీరియల్ నంబరు సరిగా వున్నాయని చెప్పి

సైంటిస్టు అన్నీ తిరిగిఇచ్చాడు. పరీక్షలో ఎనిమిదివోట్లు పాడయ్యాయి. ఈ నాలుగు వారాల్లో, విశ్వనాథం పరిస్థితిలో మార్పు లేదు

ఆ యిదు వారాల్లో తన పెట్టుబడి దాదాపుగా తిరిగివచ్చిందని, తన ప్లాను తప్పులేకుండా జరుగుతున్నందుకు సంతోషిస్తూ, విశ్వనాథాన్ని చూడటానికి ఆస్పత్రికి వెళ్ళాడు ప్రకాష్. ప్రకాష్‌ని చూడగానే విచిత్రంగా మెరిసాయి విశ్వనాథం కళ్ళు. విశ్వనాథం తేరుకుంటున్నాడా? గుండెల్లో రాయి పడింది ప్రకాష్‌కి.

అంతకన్న ఎక్కువ షాక్‌ని కలిగించేది కాసుకుని వున్నట్టు ప్రకాష్‌కి తెలియదు.

* * *

ఆస్పత్రిలో కాపలావాళ్ళు ఎవరూ లేరు. బయటకు వస్తూవుంటే విశ్వనాథం భార్య. ప్రకాష్‌కి ఒక ఉత్తరం ఇచ్చింది ఫిరంగి గుండు. గుండెకి తగిలినట్టు, మంచు గుండంలో ముంచినట్టు విభ్రాంతితో చూస్తూవుండిపోయాడు ఉత్తరం చదివి.

"నా కాలికి తుపాకి గుండు తగిలింది. ఆపరేషను చేసి తీసేశారు. పోలీసులు నా చుట్టూ వున్నారంటే నువ్వేదో చేయరానిదే చేశావు మరుగ్గా ఆలోచించి మాట పడిపోయిన వాడిలా పడున్నాను. ఈ నాలుగు వారాలు ఇలా నటించడానికి యమ యాతన పడ్డాను. జీవితాంతం కుంటివాడిగా బతకాలి... ఒక గంట నటనకు ఎంతివ్వాలి? వారానికి పదివేలయితే నా నోరెప్పుడూ మూసుకునే వుంటుంది... అంగీకారమయితే వెనక్కివచ్చి, నా నోట్లో థర్మామీటరు పెట్టు... నేను "నర్సు... డాక్టరు ఏదీ?" అని అనబోతున్నా...

గరుక్కున వెనక్కి తిరిగాడు ప్రకాష్.. విశ్వనాథం మంచం ప్రక్కన బల్లమీద సీసాలోవున్న థర్మామీటరుతీశాడు. మూడు వేళ్ళు చూపించి థర్మామీటరు విశ్వనాథం నోట్లో పెట్టబోయాడు. విశ్వనాథం నోరు తెరవలేదు.

* * *

వి. ఎస్. బ్యాంకు కౌంటర్ క్లర్కు ఆఖరు దఫాగా పదివేలు తెచ్చి ఇచ్చాడు. ఆస్తి అమ్మితెచ్చినది అరవైవేలు. దానిలో పదివేలు "ఇన్‌ఫ్రారెడ్" పరీక్ష నిమిత్తం పోయింది. ఇరవై శాతం అంటే ఇరవై వేలు, మార్పిడికిగాను వి. ఎస్. బ్యాంకు కౌంటర్ క్లర్కు తీసుకున్నాడు. విశ్వనాథాన్ని బలవంతంగా ఒప్పించి ముప్పైవేలు ఇచ్చి నోరు మూయించాడు. ఎనిమిది వందలు పరీక్షలో పాడయ్యాయి, "వందకు రెండు వందల"లో తనకు మిగిలిందేమిటి? పద్దెనిమిది వందల నష్టమా? మరి దీనివల్ల లాభ పడిందెవరు. కనకారావు వి. ఎస్. కౌంటర్ క్లర్కు; పరీక్ష చేసిన సైంటిస్ట్, విశ్వనాథం

వంభై తొమ్మిది వేల రెండు వందల రూపాయలతో, సెంటర్లో వున్న ఏపెక్స్ సినిమాహాలు దాటి ఏపెక్స్ భవనంలోని బ్యాంకుకు దారితీశాడు ప్రకాష్. బ్యాంకుకు వెళ్ళబోతూ ఆ ఆలోచన మానేసి వెనక్కి తిరిగాడు. ఇప్పుడతని గమ్యం ఎటువైపు? ఒకటికి రెండంటే? "ఒకటి" నేరమయితే రెండు శిక్ష...

ఆ "రెండు" స్వీకరించడానికి సిద్ధంగా వున్నాడు ప్రకాష్... అప్పుడే అనుభవించాడు కొంత...

*